SABKA DESH
HAMARA DESH
ask how
23-30 Jan, 2019

# అందరి దేశం - మన దేశం

## "ప్రశ్నించు ఎందుకని?"

### ప్రచార కార్యక్రమము 23-30, జనవరి 2019


మన భారత రాజ్యాంగం 26 నవంబర్ 1949న రాజ్యాంగ పరిషత్ చే ఆమోదించబడి 1950 జనవరి 26నుంచి అమలులోకి వచ్చింది. భారత దేశాన్ని ఒక సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత రాజ్యాంగం ప్రకటించింది. ఈ దేశ పౌరులందరికి స్వేచ్ఛా, సమానత్వం, సమన్యాయం అందించడమే దీని పరమార్ధం. అన్ని వర్గాల ప్రజలు జాతి, మత, కుల, ప్రాంత, లింగ భేదాలకు అతీతంగా సమాన హక్కులు కలిగి సోదర భావంతో గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తు దేశ రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండాలి. అయితే రాజ్యాంగంలో వ్రాసుకున్న లౌకికత్వం, ప్రజాస్వామ్యం నేడు ప్రమాదంలో పడ్డాయి. ఈ దేశాన్ని లౌకిక దేశంగా నిలపాలనే ప్రయత్నంలో కొందరు మతోన్మాదుల చేతుల్లో హత్యకు గురైనారు.



డా.బి.ఆర్.అంబేద్కర్ గారు రాజ్యంగ పరిషత్‌లో ఉపన్యసిస్తు ప్రజలు సాంఘిక మరియు ఆర్ధికపరమైన ప్రజాస్వామ్యం కలిగియుండడమే ప్రజాస్వామ్యనికి నిజమైన అర్ధమని స్పష్టంగా పేర్కొన్నారు. సాంఘీక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేని ఎడల అది పేరుకు మాత్రమే ప్రజాస్వామ్య దేశంగా ఉంటుందని స్పష్టం చేసారు. 1949లో రాజ్యాంగ పరిషత్‌లో ఉపన్యసిస్తూ ***"మనకు రాజకీయాలలో సమానత్వం కావాలి కాని సామాజిక ఆర్ధికాంశాలలో అసమానతలుండాలి. రాజకీయాలలో ఒక వ్యక్తి - ఒక ఓటు - ఒక విలువ అనే సూత్రాన్ని అంగీకరిస్తున్నాం కాని ఆర్ధిక - సామాజిక జీవనంలో మాత్రం ఒక ఓటు - ఒక విలువ అనే సూత్రాన్ని విస్మరిస్తున్నాం. ఇంకా చెప్పాలంటే నిరాకరిస్తున్నాం. ఇలా ఎంతకాలం వైరుధ్యాలమధ్య మనం జీవించాలి?"*** అని అంబేద్కర్ అన్నారు.

ఆర్థిక ప్రజాస్వామ్యం గురించి అంబేద్కర్ గారి ఆలోచనలతో నెహ్రు మరియు సుభాస్ చంద్రబోస్ గార్లు ఏకీభవించారు. వారి భవిష్యత్ దృష్టిననుసరించి ముందస్తు ప్రణాళికలు మరియు ప్రభుత్వరంగ సంస్థలనేవి ఆర్థిక ప్రజాస్వామ్యానికి తప్పనిసరి ఇవి కేవలం వ్యవసాయం, పారిశ్రామిక రంగాల పునర్నిర్మాణానికే కాదు ఆర్థిక ఫలాల పునఃపంపిణీకి తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. పరాయి ఆంగ్లేయుల పాలన ఫలితంగా దేశంలో నెలకొన్న పేదరికం, కరువు, అల్పాయిుషు, అవిద్య మొదలైన రుగ్మతలనుండి సంపూర్ణంగా బయటపడటానికి ప్రభుత్వ పాత్ర కీలకమైనది. ప్రభుత్వ జోక్యం తప్పని సరి.

జనవరి మాసంలో గుర్తుచేసుకోవాల్సిన రెండు ముఖ్య ఘట్టాలున్నాయి. ఒకటి 23వ తేది - సుభాస్ చంద్రబోస్ జననం, మరోకటి 30వతేది - మత దురహంకారి గాడ్సే చేతిలో గాంధీగారి హత్య. ఈ ఘటనల నేపధ్యంలో గణతంత్ర భారత్ సాధించటంలో మూల స్థంభాల్లాంటి మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రు, సుభాస్ చంద్రబోస్ మరియి డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌లను స్మరించుకోవాలి. ముఖ్యంగా నేడు ప్రత్యక్ష, పరోక్షంగా ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో మైనారిటీలపై దళితులపై సాగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యల నేపధ్యంలో నిజమైన లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్యం కోరకు తపించిన పై నలుగురు నాయకులను స్మరించుకోవటం తప్పని సరి. అందుకే జాతీయోద్యమ నాయకులు కలలుగన్న ఆశయానుంచి వైదోలుగుతున్న పాలకుల తీరుకు వ్యతిరేకంగా జనవిజ్ఞాన వేదిక, ఎ.ఐ.పి.ఎస్.ఎన్ ప్రచారం చేయటానికి సంకల్పించిది.



ఈ మధ్య కాలంలో గాంధీ, బోస్, పటేల్ మరియు అంబేద్కర్ అందరూ నెహ్రూని వ్యతిరేకించారని చెప్పడానికి పదే పదే ప్రయత్నిస్తున్న వైనాన్ని చూడడానికి ఈ ప్రయత్నం చేస్తున్న వర్గాలు మనం గతం మర్చిపోయామని, మనకు జ్ఞాపకశక్తి తక్కువని భావిస్తున్నారు. ఆ నలుగురిమధ్య అభిప్రాయభేదాలు ఉండవచ్చుకాని జాతీయోద్యమాన్ని నడిపించడంలో ఏకాభిప్రాయంతోనే ధ ృడంగా ముందికు సాగారు. వారి మధ్య కొన్ని సందర్భాలలో తీవ్రమైన వ్యతిరేక అభిప్రాయలు ఉన్నపుటికి స్వాతంత్ర్య సాధనలో అర్.ఎస్.ఎస్ - హిందుమహాసభ, ముస్లీంలీగ్ నాయకుల మాదిరిగా కాకుండా దేశంకోసం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఏకమై పోరాడారు.

ముస్లీంలీగ్ మరియు బి.జె.పి పుట్టిన అర్.ఎస్.ఎస్-హిందు మహసభ నాయకులు బ్రిటిష్ వాళ్ళతో కుమ్మక్కై జాతీయోద్యమానికి దూరంగా ఉన్న విషయాన్ని బోస్ తీవ్రంగా ఖండించి విమర్శించియున్నాడు. సరైన ప్రణాళికల ద్వారా మరియు సాంకేతికతను వినియోగించడం ద్వారానే దేశంలోని పేదరికాన్ని రూపుమాపొచ్చని గట్టిగా నమ్మిన వ్యక్తులు బోస్ మరియు నెహ్రూలు. వీరిద్దరికి స్ఫూర్తినిచ్చిన రాజకీయం రష్యాలోని సామ్యవాద పాలనా విధానం. ఆదేశం 2 దశాబ్దాల కాలంలోనే కడు పేదరికంనుంచి బయటపడినిక ఆధునిక దేశంగా, అగ్రరాజ్యాలలో ఒకటిగా ఎలా అవతరించిందో గమనించారు. అందుకే ఇద్దరూ సామ్యవాద లౌకిక తాత్విక


దృక్పథంతోనే సమస్యలకు పరిష్కారాలు ఆలోచించేవారు. అయితే బోసుకు భిన్నంగా నెహ్రూ ఫాసిస్ట్ శక్తుల గురించి స్పష్టమైన అభిప్రాయం కలిగి ఉండి వార్ని వ్యతిరేకించేవారు కాని బోస్‌గారు శత్రువుకి శత్రువు మిత్రుడు అనే భావనలతో ఆంగ్లేయులు ప్రధాన శత్రువులు కాబట్టి వారికి శత్రువులైన ఫాసిస్ట్ శక్తులతో తాత్కాలిక మిత్రుత్వం చేయవచ్చు అని భావించేవాడు. స్వాతంత్ర భారతావని పునర్నిర్మాణానికి సంబంధిచిన విషయాలలో ఇద్దరూ ఏకాభిప్రాయాన్ని కలిగి ఉండేవారు. ఇప్పటి ప్రధాని, వారి మంత్రులు చెప్పేటటువంటి అనిరూపిత అవాకు, చెవాకుల సైన్స్ దృక్పథం బోస్, నెహ్రూలకు లేదు.




1938లో నెహ్రూ నాయకత్వంలోని భారత జాతీయ కాంగ్రేస్, బోస్ నాయకత్వంలో ప్రణాళికా రచన కమిటిని వేయగా, అది ఎంతో ముందు చూపుతో సూచించిన ప్రతిపాదనలను ప్రణాళికా సంఘాలు అమలు చేస్తూ ముందుకు వెళ్ళాయి. అటువంటి ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి దాని స్థానంలో నీతి ఆయోగ్‌ని ఏర్పాటు చేయడమనేది జాతీయోద్యమ నాయకులు కలలుగన్న ఆర్ధిక ప్రజాస్వామ్య సాధనకు తూట్లు పోడవడమే ఎన్.డి.ఎ ప్రభుత్వం చేస్తున్న పని. అప్పటి నాయకులను ముఖ్యంగా నెహ్రూ, బోస్‌లను మరచిపోవాలనేది బి.జె.పి పార్టి ఆకాంక్ష.

ప్రజాస్వామ్యం ఎన్నుకోవటంలో జాతీయోద్యమ నాయకులు మైనారిటీలు మరియు దళితులనే రెండు అంశాలను పరిగణలోనికి తీసుకొని దేశం లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఉండాలని ఆశించారు. అదే విధంగా రాజ్యంగ రచన గావించారు. మనుస్మృతి ఆధారంగా రాజ్యాంగ రచన జరగాలని ఆశించిన అర్.ఎస్.ఎస్-హిందు మహసభ రాజ్యాంగ పరిషత్ అమోదించిన ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరస్కరించినది. అంతేకాకుండా అంబేద్కర్‌ని మనువుతో, రాజ్యంగాన్ని మనుస్మృతితో పోల్చి అంబేద్కర్ ఓ మరుగుజ్జు అని అవహేళన చేసిన సంధర్భాలు ఎన్నో ఉన్నాయి. అర్.ఎస్.ఎస్ గోంతుకైన "ఆర్గనైజర్" అనే పత్రిక 1949 నవంబర్ 30 సంచికలో "భారత రాజ్యంగమనెది భారతీయత లేని ఓ పనికిమాలిన చెత్త. బ్రిటిష్, అమెరికా, కెనాడా మరియు స్విస్ నుంచి వివిధ అంశాలను తీసుకొని రాజ్యాంగాన్ని రచించారని, అందులో ప్రాచీన భారత రాజ్యంగ విలువలు లేవని. మనుసూత్రాలు స్పార్టాకు చెందిన లికర్గస్ లేదా పర్షియాకి చెందిన సోలోన్ కన్నా పురాతమైనవి. మనుస్మృతిలో ప్రవచించిన సూత్రాలు ఉత్తమ పాలనకు, తక్షణ పరిష్కారాలుకు ఉత్తమమైనవని ప్రపంచ దేశాలు భావిస్తుంటే మన రాజ్యాంగ కర్తలకు అవి పనికిరానివిగా కనిపించాయని" పేర్కొన్నారు. చిత్తసూద్ధితో, ధృడాశయాలతో రిజర్వేషన్లను రాజ్యాంగ నిర్మాతలు ప్రతిపాదిస్తే అర్.ఎస్.ఎస్ వ్యతిరేకించడం ఆశ్చర్యకరమైన విషయమేమి కాదు. నేడు కూడా కొంతమంది అర్.ఎస్.ఎస్ నాయకులు బాహాటంగానే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తుండడం చూస్తున్నాను. ఈ అలోచన మనుషుల మధ్య అసమానతలను పెంచి విభజనకు దారి తీస్తుంది. దీనిని అంతమొందిచాల్సిన అవసరముంది.

ఈ మధ్య కాలంలో దళితులు, అల్ప సంఖ్యాకవర్గాలపై జరుగుతున్న దాడులు, మనుషులకన్నా ఆవు గోప్పది అని జరుగుచున్న దాష్టిక ఉద్యమాలు గమనిస్తే లౌకిక, ప్రజాస్వామ్య విలువలపై దాడిగా స్పష్టంగా తెలుస్తున్నది. ఏ శక్తులైతే మైనారిటీ ప్రజలపై



దాడులు చేస్తున్నాయో ఆ శక్తులే రిజర్వేషన్లను, మహిళా సమానత్వాన్ని, ప్రేమా-పెళ్ళిళ్ళ విషయంలో అమ్మాయిలకున్న స్వేచ్చపై దాడులు చేస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే మనం అనాదిగా నిర్మించుకున్న సంస్మృతి, ప్రజస్వామ్య విలువలపై దాడి ఏదో ఒక రూపంలో చేస్తున్నారు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు నుంచి వ్యక్తిగత మతాచార వ్యవహారాలవరకు అన్ని ప్రతిఘటనలో ఉన్నాయి. ఇవి కేవలం మైనారిటిలపైన దాడి కాదు. ఈ దాడులు అలనాటి బ్రిటిష్ కాలంనాటి అసమానతలవైపు తిరిగి సమాజాన్ని తీసుకెళ్ళే ప్రయత్నం. ఫ్రెంచి ఆర్ధిక శాస్త్రవేత్త చెప్పినట్లు బ్రిటిష్ పాలన నుంచి బిలియనీర్ల పాలన వైపుకు దారి తీస్తున్నది. ***ఆశ్రిత పెట్టుబడి రాజ్యాలను ఏలుతున్న స్థితిలో 73% ప్రజానీకంవద్ద ఉండాల్సిన సంపద ఒక శాతం ఉన్న ధనికుల వద్ద పోగుపడి ఉన్నది.*** రాజ్యంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులపై, సామజిక-ఆర్ధిక ప్రజస్వామ్యానికి వ్యతిరేకంగా కుల, మత వర్గాలకు అతీతంగా అందరూ సమానమనే భావనలపై దాడి జరుగుచున్నది. ఈ చర్యలకు వ్యతిరేకంగా పోరాడి నిలబడాల్సిన కర్తవ్యాన్ని ప్రతీ ఒక్కరు గుర్తించాలి. మన స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర దేశంగా భారత్‌ను ఉంచడానికి ప్రతిజ్ఞ పూనాలి.

**"ప్రశ్నించు ఎందుకని?"** అనే పేరుతో జరుగుచున్న ఈ ఉద్యమం భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక భావనలపై అవగాహన కల్పించి సాంప్రదాయవాదుల, నయా ఉదారవాదుల దాడులనుంచి కాపాడుకోవాలనే కర్తవ్య దీక్షను పెంపోందించే ప్రయత్నమే ఇది.

**రచన: ప్రోఫెసర్ సవ్యసాచి ఛటర్జి,**
**అధ్యక్షులు, ఎ.ఐ.పి.ఎస్.ఎన్**

**అనువాదం: షేక్ గౌస్‌బాష, అధ్యాపకులు, నెల్లూరు.**

**జనవిజ్ఞాన వేదిక**
**AIPSN** **ఆంధ్రప్రదేశ్**
**Regd.No. 1276/88**
**94900 98539, 94900 98971**